

సెకండ్ షో చూసివచ్చి. ఏదో ఇంత తిన్నాననిపించి మంచంమీద వాలానో లేదో పక్క పోర్షన్‌నుండి ఘర్షణ, ఆమె సన్నటి రోదన వినిపించసాగాయి. ఇలా వారంలో రెండు మూడు సార్లయినా జరగడం పరిపాటి.

ఒకొక్కసారి ఆవిడ భర్తని పట్టుకొని నాలుగు దులిపెయ్యాలనుకొంటానుగానీ భార్యాభర్తల విషయంలో మూడో మనిషి జోక్యం కల్పించుకొంటే వెధవగా మిగిలిపోతాడన్నది గుర్తొచ్చి చల్లబడిపోతుంటాను.

ఇల్లు ఖాళీ చేసిపోతేనో అనుకున్న క్షణాలు లేకపోలేదు. కానీ అంతమంచి సెంటర్‌లో ఎన్నో వసతులతో ఉన్న ఇంటిని ఖాళీ చేయలేకపోతున్నా.

మొత్తం నాల్గు ఫామిలీలున్నాయ్ మా కంపౌండ్‌లో. ఒంటరివాడిని నేనే ఒంటరిగది ఉన్నదీ నాకే.

మొదటి పోర్షన్‌లో వుంటున్న కుటుంబరావ్ ఓ ఆఫీసులో హెడ్‌క్లర్క్.

పెళ్ళయి పదేళ్ళయినా పిల్లలులేరని వారి చింత. పిల్లలకోసం నోములు పూజలు గట్రా చేస్తూవుండే వాళ్ళని చూస్తే నవ్వు వస్తుంది నాకు. దీనికి బదులుగా మంచి డాక్టర్‌ని కన్‌సల్ట్ చేస్తే ఫలితముండేదేమో గదాని.

# ఇదీ ఓ శిక్షే

## వాలి హిరణ్మయీదేవి

ఆపక్క పోర్షన్‌లో మారుతిరావు గారుంటారు పేరుకేగాని అయనమాత్రం పక్కా సంసారి. బహు కుటుంబీకుడు. ఆరుగురి ఆడ పిల్లల తండ్రి. మగపిల్లాడిమీది భ్రమకొద్దీ ఇంకా పిల్లల్ని కంటున్నాడు తెచ్చింది సరిపోక నిత్యం కీచులాటే గొడవలే. పిల్లల అల్లరి ఓ కోతులవనంలా వుంటుందా ఇల్లు. అలాంటి ఇంట్లో ఆ దంపతులకి ఆ మూడ్ ఎలా వస్తుందో చచ్చినా నాకర్థం కాదు. బహుశా పెళ్ళయితేనే తెలుస్తుందేమో.

ఖర్మకాలి అగని నానుకొనే సాగని నాగదినాను కొని మళ్ళీ ఓ రెండు గదులు అందులోనే ఈ భార్యాభర్తలున్నారు. వారికి ముగ్గురు పిల్లలు. ఆమె బాపూ బొమ్మలా అందంగా వుంటుంది చూడగానే పవిత్రమైనభావం కలుగుతుందేమో గానీ కన్నుగీట బుద్ధికాదు. నోటివెంట ఈల రాదు. అలా ఎందుకంటున్నానూ అంటే ఇంకో పోర్షన్‌లో ఉన్న భార్యాభర్తలగురించి చెప్పక తప్పదు. ఆమె ఓ పన్నెండు విపన కత్రలా వుంటుంది. దట్టమయిన మేకప్‌లో వుంటుందెప్పుడు చూసినా. ఆ భర్త ఎలా భరించగలుగుతున్నాడోనని నాకనిపిస్తుందిగానీ అతనెప్పుడూ "ఆల్వేస్ ఎట్ యువర్ సర్వీస్"

పోలేదు. స్త్రీ స్వేచ్ఛని విశృంఖలతగా భావించే వారికి బుద్ధొచ్చేలా దులిపిపారేసిన ఆమెఅంటే కొత్తగా ఏదురు చోటు చేసుకొంది గూడా.

పెడీపెడీమని గుద్దుతున్న చప్పుడికి. ఆపుకోవాలనుకొన్నా దూసుకొస్తున్నట్టున్న ఆమె ఏడ్పుకి ఆలోచనల్లోనుండి బయటపడ్డాను.

అర్ధరాత్రి దాటింతర్వాత రావడం, ఆవిడని వేధించుకు తినడం అతడికలవాటయిపోయింది పేరుకి మాత్రం శ్రీరామచంద్రుడు. వీళ్ళ సమానం ఇలా గొడవపడేది ఇరుగు పొరుగులకి తెలుసో లేదో గానీ విశాచరుణ్ణి గాపటంపల్ల నాకు మాత్రం బాగా తెలుస్తోంది. ఎంతవద్దనుకొన్నా చెవులుఆటువేపే మొగ్గుచూపుతున్నాయ్

"చెప్పవే? రాత్రంతా ఎవడితో కులికావ్? మొన్న మధ్యాహ్నం వస్తానని ప్రామిస్ చేసి మరీ వెళ్ళిందానివి ఇవాళ పదకొండు గంటల కొచ్చావేం?"

"ఆ బస్ ట్రబుల్ ఇచ్చిందంటే వినిపించుకోరేం? అందరమూ బస్‌లోనే వుండిపోవలసి వచ్చింది. కావాలంటే కనుక్కోండి" వెక్కిళ్ళ మధ్యగా అంది ఆమె. అన్నట్టు ఆమె పేరు చెప్పనేలేదు కదూ "సీత" ఆ పేరున్నవాళ్ళకి కష్టాలెక్కువగా వుంటాయని

అన్నట్లు అమెనంటిపెట్టుకొని వుంటాడు. ఆమె కొండమీది కోతిని తెమ్మంటే తెచ్చి కాళ్ళ ముందు పడేస్తాడు. ఆమెను సంతోషంగా ఉంచడంకోసమే తను పుట్టినట్లుగా ప్రవర్తించే ఆతడిని చూస్తే ఒక్కోసారిముచ్చటేస్తుంది గూడా.

ఆమె ఆతనికోసం వచ్చే ఫ్రెండ్స్‌తో కూర్చుని కులాసాగా మాట్లాడుతుంది. పేకాడుతుంది. ఆడ మగా తేడా చూడకుండా జోకు లేస్తూ వుంటుంది. చాలా అడ్వాన్స్‌డ్‌గా కనిపిస్తోందిరా అంటూ కన్నుగీటిన మా ఫ్రెండ్ చెంప పగులగొట్టాకగానీ నా మనసులో ఏ మూలనో ఆమె మీదున్న తేలిక భావం

పెద్దలంటే నవ్వేవాడినిగానీ నిజమని ఒప్పుకోవలసి వస్తోంది సీతగారినిచూస్తే.

"అదోవంక వాడెవడో నిన్ను పొగుడుతాడుగా వాడితో రాత్రి ఎక్కడో గడిపివచ్చుంటావ్ అవునా.

లేకుంటే పిక్నిక్ లేదూ. ఎక్స్‌కర్షన్ లేదు ఇంట్లో పడుండు అంటే ఎందుకుండవ్? రెచ్చిపోతూ పిచ్చిగా అరుస్తున్నాడతను.

"అయ్యో వెళ్ళొద్దనే అనుకొన్నానండీ– కానీ వేరే టీచర్ వాళ్ళ బంధువులతో ఊరికెళ్ళడం వల్ల వెళ్ళాల్సి వచ్చింది. వెళ్ళనని మొండికేస్తే ఉద్యోగంలోంచి తీసేస్తానంది హెడ్‌మిస్ట్రెస్. మీకూ జాబ్ లేక నాకూ జాబ్

లేకపోతే ఎలా అనుకొనే వెళ్ళానండి" అంటూ ఏదో తప్పుచేసినదాన్లా సంజాయిషీ ఇస్తోన్న ఆ ఇల్లాలి మాటలకెలాంటి పాషాణమైనా కరగాల్సిందే కానీ వాడినెలా అంచనా కట్టాలో తెలీదు గానీ ఆ పాషాణమైతే కరగడం లేదు.

"ఏమన్నా అంటే మీకు జాబ్‌లేదు అంటూ ఇలా దెప్పిపొడవడం నేర్చావే? నువ్వు సంపాదిస్తున్నావని ఏ వెధవ్వేషాలేసినా పడుస్తుందనా నీ ధీమా" అంటూ మళ్ళీ చేయిచేసుకొంటున్న చప్పుడు.

"అమ్మా! అబ్బా జడ వదలండి. కొట్టకండి ప్లీజ్– ఇప్పటికే పెదవి వాచింది. తెల్లారి లేస్తే నల్గురికీ మొహం చూపించలేను. ప్లీజండీ" అంటూ ఏడుస్తోన్న ఆమె ఏడ్పుకి కపడుకోలేక బైటకొచ్చాను. వాళ్ళ తలుపు తడదామనుకొన్న వాడిని నిగ్రహం మీద ఆ పని విరమించుకొన్నాను. అది మళ్ళీ ఆమెకి కీడు కల్గిస్తుందని అనుభవ పూర్వకంగా తెలిసిన వాడినవడం వల్ల.

ఆమె నన్నో తోబుట్టువులా ఆత్మీయంగా చూస్తుంది. పెదవి విప్పి పలకరించకున్నా.... నాకూ అంతే. ఆమెని చూస్తే మా చిన్నక్కని చూసినట్లనిపిస్తుంది. అందరూ నా మాటలంటే ఇష్టపడుతూ ఏదో విధంగా పలుకరించేవాళ్ళే. అలాంటిది ఈవిడొక్కర్తే నాతో ఎందుకు మాట్లాడదబ్బా అనుకొనే వాణ్ణి ఈ గదిలో చేరిన కొత్తలో. అప్పటికీ అనుమానపు రామచంద్రుడి గురించే మాత్రం తెలీదులెండి. అదెప్పుడు తెలిసిందీ అంటే ఓసారి మధ్యాహ్నం ఇంటికి భోజనానికొచ్చినప్పుడు ఆమె తనింట్లోనే ఉంది. అది ఆశ్చర్యం కలిగించింది నాకు. ఎందుకంటే పిడుగులు పడినా ఆమె స్కూల్‌కి వెళ్ళడం మానదు అనేకంటే లీవ్ని శాంక్షన్ చేయని రాక్షసి ఆమె హెడ్‌మిస్ట్రెస్ అంటే బావుంటుంది. అలాంటిది ఆమె ఇంట్లో ఉండటమేంటాని ఆశ్చర్యం కలిగింది. తీరా భోంచేసి చేతులు కడుక్కొంటూ ఉండగా "అంకుల్ రావొచ్చా" అంటూ గుమ్మంలో నిలబడ్డ సీతగారి అబ్బాయి ప్రణీత్‌ని చూడగానే "రా బాబు ఏం కావాలి" అన్నాను. ఓ పక్క అంత చిన్న పిల్లాడికున్న మానర్స్‌కి మనసులో మురుస్తూ.

"అంకుల్ అమ్మ మీకీ చీటి ఇమ్మంది" అంటూ ఓ కాగితం ఇచ్చారు.

గబగబా విప్పి చదివాను. "కిరణ్ బాబూ! పాపకి విపరీతమైన జ్వరం. సమయానికి డబ్బు చేతిలో లేదు. ఓ యాభై రూపాయలుంటే ఇవ్వండి. వారు రాగానే ఇచ్చేస్తాను" అని మాత్రం ఉంది. వెంటనే లేచి ఇంటికి ఎమ్.ఓ చేయాలనుకొన్న డబ్బులోంచి యాభై

నోటు తీసిచ్చాను.

ఆ తర్వాత రెండ్రోజులకనుకొంటానుఆత నొచ్చాడు. జరిగిన సంగతీమె పాపం దాప రికం లేకుండా చెప్పిందనుకొంటాను. ఆమె ఒళ్ళంతా హూనం చేశాడు.

"ఎర్రగా బుర్రగా ఉన్నాడని కూతురి వంకతో వాడికి గాలం వేస్తావుటే" అంటూ. మనసులో ఎంత అసహ్యించుకొన్నానో. ఓ ఆడామగా మాట్లాడితేనే రంకు అంటగట్టే అతని మొహాన్ని చూస్తే అశుద్ధాన్ని చూసినట్లని పించి చూడ్డమే మానుకొన్నా.

అలాంటిది ఇప్పుడువెళ్ళి వాడి చేతులనుండి ఆమెని విడిపించినా మళ్ళీ ఆమెకి హానిచేసిన వాడినే అవుతాను. ఆ రాత్రెలాగో భారంగా గడిచిపోయింది.

కాలం ఎవరి మంచి చెడ్డలతో తనకు నిమిత్తం లేదన్నట్లుగా సాగిపోతూనే ఉంది.

ఓ నెల్లాళ్ళు ఆఫీస్ పనిమీద కాంప్‌కి వెళ్ళి వచ్చిన నేను ఇరుగు పొరుగు వారు చెప్పిన్న మాటలని వింటూనే తెల్లబోయాను. అది సీత గారు తన భర్తా పిల్లల్ని వదిలి ఎవరితోనో లేచి పోయారన్న వార్త.

ఆమె భర్త కెదురు తిరగదని-ఆమె పిరికి తనాన్ని అసహ్యించుకొనే నేను. ఆ తెంపరి తనానికి ఆశ్చర్యపోయాను. మనసులో ఏ మూలో ఆమంటే చులకన భావం కలిగింది. కానీ అంత అమాయకంగా ఉండే ఆమె అలా చేయగలిగిందీ అంటే మనసులో మరోమూల కలుక్కుమంది.

పక్కింటి మారుతిరావుగారి భార్య వల్ల కొన్ని సంగతులు తెలిశాయి. శ్రీరామచంద్రుడికున్న వ్యసనాల వల్ల ఆతడు అప్పుల పాలయ్యాడని. సీతగారు స్కూల్ లో ఇవ్వవలసిన డబ్బు హెడ్‌మిస్ట్రెస్ లేని కారణంగా ఇంట్లో ఉంచినది ఎత్తుకెళ్ళి పోయినట్లుగా. దానివల్ల ఆమె ఉద్యోగం నుండి తొలగించబడినట్లుగా తెలిసిందని. అందుకామె ఎప్పటిలా ఊరుకోకూడా ఇప్పుడు పిల్లలకు తిండెలా! నా సొమ్ము తింటే తిన్నావ్– కానీ అవతలి వారి సొమ్మని కూడా చూడకుండా దొంగతనం చేశావ్- జాబ్ పోయింది.

ఇప్పుడెలా గడుస్తుందని. నీలదీసినందుకు రక్తం కారేలా బెల్ట్‌తో బాదిపారేశాడట. ఆ మరునటిరోజు "నేనిక నీతో బాధలు పడలేను. నాకు నచ్చిన నన్ను మెచ్చిన ఓ సహృదయుడితో లేచిపోతున్నాను. దీనికి కారణం నువ్వు– నీ మూర్ఖత్వమూ, పశుత్వం మాత్రమే" అని రాసిపెట్టి మరీ పోయిందట.

ఓ పక్క ఆమె చేసినపని మంచిదనిపించినా. మనకట్టుబాట్లు నరనరాన జీర్ణించుకొని ఉండి పోవటం వల్లనేమో మరో పక్క అసంతృప్తిని కలిగించింది.

రెండేళ్ళ తర్వాత మిత్రుడి పెళ్ళికని విజయవాడ వెళ్ళాల్సి వచ్చింది. అక్కడ సీత గారు కనిపించనట్లయితే ఆమె మీద ఏర్పడ్డ అపోహ నాలో అలాగే ఉండేదేమో.

కనకదుర్గమ్మవారి దర్శనం చేసుకొందామని వెళ్ళిన నేను– ఎదురుగా మెట్లుదిగి వస్తోన్న సీతగారిని చూసి ఘ్రాన్పడిపోయాను, ఆమె నా వేషంలో చూస్తూ. భగవంతుడిలా మళ్ళీ కష్టాలు కలిగిస్తున్నాడా ఈమెకి అనుకొంటూ.

"అలా కూర్చొని మాట్లాడదాం రండి" అంది ఆమెనే.

మౌనంగా ఆమె ననుసరించాను.

"నేను లేచిపోయాననే మీరు నమ్మారా" అంది బాధగా.

యూ టూ బ్రూటస్" అన్నట్లుగా చూస్తూ చప్పున తలొంచుకున్నాను.

"మీరింక కొంతకాలం ఓపిక పట్టాల్సింది. పాపం బికారిలా బిక్షగాడిలా మారిపోయాడాయన అన్నాను రామచంద్రుణ్ణి తల్చుకొంటూ.

అప్పటికి ఒడ్డున ఉన్నవాటికి కష్టాలెలా అర్ధమవుతాయ్ లెండి. ఆయన పెట్టే బాధలకు అతడిని వదిలెయ్యమని అతడి తల్లి తండ్రులే నాకు సలహా ఇచ్చినా తండ్రి లేని పిల్లలవుతారని. భర్తనొదిలేసిన ఆడదానిగా నాకూ విలువ ఉండదనే ఇంతకాలం ఆ పశువుతో కాపురం చేశాను. కానీ సహనానికి కూడా ఓ హద్దుంది. నా జాబే పోయాక పిల్లల్ని వస్తులు పడుకోబెట్టారాయన. కనీసం పిల్లల మొహం చూసైనా ఏదో ఒక పని చూసుకోండి అని బతిమాలితే "వాళ్ళు నాకు పుట్టిన వాళ్ళేనని ఏం నమ్మకం" అన్నాడు.

ఆ మాటలు చెప్తోంటే ఆమె మొహం అవమానంతో ఎర్రగా కందిపోయింది. జీర పోతోన్న గొంతు సవరించుకొని ఆయనెలాగూ నేను పోతే నా పిల్లల్ని మా పుట్టింటికి పంపేస్తారు పోషించలేక. నేనే వాళ్ళని తీసుకొని మా పుట్టింటికిపోవచ్చు. దానివల్ల ఆయనకి మమ్మల్ని పోషించేబాధ తప్పి సంతోషిస్తారు.

ఏదో తనపొట్టకి మాత్రం ఇంత సంపాదించుకొని తింటూ కులాసాగా బతికేస్తారు. బతికున్నంత కాలం ఆయన అవమానంతో సిగ్గుతో చాలావనే అలా లేచిపోతున్నానని రాసిపెట్టి మీ ఫ్రెండ్ దగ్గరికెళ్ళి పోయాను. ఆమె చేసిన సహాయంతో ఇక్కడ బ్యాంక్‌లో జాబ్ దొరికింది. మీ పుట్టింటికెళ్ళి పిల్లల్ని తీసుకొచ్చేశాను. నీ భర్తెక్కడా? అని ఈ సంఘం నన్ను ప్రశ్నలతో వేధించకుండా నా మనస్సులో ఎప్పుడో చచ్చిపోయిన అతడిని తల్చుకొని 'చచ్చిపోయాడని' చెప్పి యీ విధవ వేషం వేసేశాను.

పాపం యీ లోకంలో ఏ భర్తా తను బ్రతికి వుండగా చూడలేని భార్యా వైధవ్యాన్ని పాపం నా భర్త కళ్ళారా చూశాడు. కల్లబొల్లి కబుర్లతో చేరబోయాడు. కానీ తరిమేశాను, ఇక జీవితంలో అతడి మొహం చూడను. కుక్కతోకలాంటి దాయనబుద్ధి యిప్పుడు చెప్పండి కిరణ్. నేను చేసిన పని తప్పా!"

ఒక మనిషితో, మనసులో కరుడుగట్టుకొని వున్న బాధని చెప్పుకొన్న రిలీఫ్‌ని ఆమె మొహంలో చూస్తూ "లేదక్కా! మీరు చేసిన పని చాలా కరెక్టయింది" అన్నాను. ఎంతో తృప్తితో ఆమె వెలుగు నిండిన మొహంతో వెళ్ళిపోతూ వుంటే అనుకొన్నాను.

"ఏ మగాడూ తన పెళ్లాం లేచిపోయిందంటే ఇన్సల్ట్ ఫీలవుతాడు. కళ్ళముందే విధవగా మారిన భార్య వేసిన ఆ శిక్షే చాలు. వాడికి" అనుకొంటూ తిరుగు మొహం పట్టాను. ఇప్పుడు నా మనస్సులో ఆమె అంటే ఎంతో గౌరవం చోటుచేసుకుంది. ●

